WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana
విశ్వ
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి : 1
సంచిక : 80
మంగళవారం
26.11. 2024

ప్రజల సమస్యలు ఎజెండాగా

చర్చించాలి

సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినోత్సవం

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ప్రధాని మోడీ

- కొత్త ఏడాదిలోకి అడుగిడుతున్న తరుణం
- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు

న్యూఢిల్లీ, నవంబర్ 25 : ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియంత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంత మైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన

మిగతా 2 లో

అనారోగ్య సమస్యలతో కూతురుతో సహా తండ్రి ఆత్మహత్య

03

ఆ వంద కోట్ల విరాళం వెనక్కి

అదానీ డబ్బు తెలంగాణకు వద్దు

స్కిల్ వర్సిటీ విరాళం తీసుకోరాదని నిర్ణయం

అదానీ గ్రూప్‌నకు లేఖ రాశాం : సీఎం రేవంత్

నిబంధనల మేరకే టెండర్లు పిలిచాం
చట్టబద్ధంగా పెట్టుబడులకు అనుమతులిస్తాం
ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
ఢిల్లీకి వెళ్తున్నది లోక్ సభ స్పీకర్ కూతురి పెండ్లికి..
నా దేశ రాజధాని పర్యటనకు ప్రాధాన్యత లేదు
మీలా పెద్దల కాళ్లపై పడటానికి వెళ్లడం లేదు
జైలుకెళ్లిన వారు సీఎం అయ్యేదుంటే కవితనే అవుతారు
విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రకటన
కేటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా

హైదరాబాద్, నవంబర్ 25 : ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు.

మిగతా 2 లో

> అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యం లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని సీఎం వెల్లడించారు.

హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టు షాక్

02

ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు
వాళ్లు కట్టిన డబ్బును వడ్డీతో సహా చెల్లించండి

బ్యాంకాక్ నుంచి సిటీకి సర్పాలు

02

శంషాబాద్ ఎయిర్ పోర్టులో కలకలం
రెండు పాములు స్వాధీనం
ఇద్దరు మహిళల అరెస్ట్

కోడిని బలిచ్చిన అఘోరీ

కేసు నమోదు చేసిన వరంగల్ పోలీసులు

02

సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

బీఆర్ఎస్ మీదే కేసులా? కాంగ్రెస్ మీద ఉండవా!

- లంబాడీల జోలికి వస్తే రణమే..
- లగచర్ల ఘటనపై 119 నియోజవర్గాల్లో ధర్నా చేస్తాం
- అల్లుడు, అదానీ కోసం సీఎం పని చేస్తున్నాడు
- మహబూబాబాద్ మహాధర్నాలో కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 25 : అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్

03

12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి?

- అదానీకి డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు చేస్తున్న కుట్రల మాటేమిటి?
- అదానీతో ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

03

రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ పెట్టుబడులు

- రూ.250 కోట్లతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

హైదరాబాద్, నవంబర్ 25 : తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ

మిగతా 2 లో

పెరిగిన చలి తీవ్రత

పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

03

అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి!

- వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి
- 22 రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శైలజ
- రేపు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్, కలెక్టరేట్ ముట్టడికి పిలుపు

ఆసిఫాబాద్ : వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ(16) సోమవారం ప్రాణాలు విడిచింది. 22 రోజులుగా నిమ్స్‌లో ప్రాణాలతో పోరాడుతున్న విద్యార్థిని మృతి చెందింది. ఈ నెల 3న ఫుడ్‌పాయిజన్‌కు గురైన మహాలక్ష్మి, జ్యోతి, శైలజను హైదరాబాద్‌కు తరలించారు. ఇద్దరు కోలుకోగా, శైలజ పరిస్థితి విషమంగా మారింది. ఈ నెల 11 నుంచి వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు.

మిగతా 2 లో

హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టు షాక్

హైదరాబాద్, నవంబర్ 25 : జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

బ్యాంకాక్ నుంచి సిటీకి సర్పాలు

హైదరాబాద్, నవంబర్ 25: శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులను చెక్ చేసిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎయిర్‌పోర్టులో పాములు పట్టుబడటంతో ప్రయాణికులు భయాందోళనల కు గురయ్యారు. సోమవారం ఉదయం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళల వద్ద విష సర్పాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకాక్ నుంచి పాములు తీసుకొస్తున్న వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారని అనుమానం వ్యక్తమవుతున్నది. వారిద్దరు పథకం ప్రకారంమే పాములను తీసుకొచ్చారా అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు.

శీతాకాల సమావేశాలు రేపటికి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 25: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

అంబర్- రెసోజెట్ పెట్టుబడులు

హైదరాబాద్, నవంబర్ 25 : తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ శర్మ, అంబర్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు ఎజెండాగా చర్చించాలి

మొదటి పేజీ తరువాయి

చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు.

అదానీ వందకోట్లు వెనక్కి

మొదటి పేజీ తరువాయి

అయితే అదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

అర్ధరాత్రి శ్మశానంలో కోడిని బలిచ్చిన అఘోరీ

కేసు నమోదు చేసిన వరంగల్ పోలీసులు

వరంగల్, నవంబర్ 25 : నాగసాధు అఘోరీ .. ఈ పేరు ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో మార్మోగుతోంది. తన వికృత చేష్టలతో అటు మీడియా, ఇటు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేసింది. తాజాగా, అఘోరీ ఊహించని వివాదంలో చిక్కుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడిని చంపినందుకు ఆమెపై కేసు నమోదైంది. ఈ నెల 19న వరంగల్ నగర శివారులోని బెస్తంచెరువు శ్మశాన వాటికలో పూజలు చేసిన అఘోరి వికృత చేష్టలకు పాల్పడింది. రెండు రోజులు శ్మశానంలో విడిది చేసి అక్కడ విచిత్ర పూజలు చేసి బహిరంగంగానే కోడిని బలిచ్చింది. ఇది చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తాజాగా వైరల్ అయ్యింది. శ్మశానంలో కోడిని బలివ్వడంపై కరీంనగర్ జిల్లాకు చెందిన జంతు ప్రేమికులు, లా విద్యార్థులు కసిరెడ్డి రోహన్ రెడ్డి, సౌమిత్ పటేల్‌లు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని మామునూరు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వీడియోలను పోలీసులకు సమర్పించారు. బహిరంగంగా కోడిని బలిచ్చి రక్తార్పణ చేయడం నేరమని.. కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అఘోరీపై సెక్షన్ 325 కింద కేసు నమోదు చేశారు. కాగా, పోలీసులు అఘోరికి ఎఫ్ఐఆర్ అందజేయడంతో పాటు స్టేషన్ బెయిల్ మంజూరు చేయరని పిటిషనర్ రోహన్ రెడ్డి తెలిపారు. రెండు నెలల్లోపు ఛార్జ్ షీట్ నమోదు చేస్తారని చెప్పారు. కేసు నిరూపణ అయితే ఒక్క రోజు నుంచి 5 ఏళ్ల వరకూ జైలు శిక్ష పడే ఛాన్స్ ఉంటుందని అన్నారు. ఏ మతం వారైనా దేవుళ్ల పేరుతో జంతుబలి ఇవ్వడం నేరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అఘోరీ ఎక్కడ ఉందో పోలీసులు గుర్తించలేదు. గత కొద్ది రోజులుగా ఏపీలో ఆలయాల వద్ద నాగసాధు అఘోరీ హల్చల్ చేసింది. కారులో ప్రయాణిస్తూ వివిధ ఆలయాలకు వెళ్లగా.. నగ్నంగా ఉండడంతో దర్శనానికి అనుమతించలేదు. అనంతరం ఆమె దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించారు. ఇటీవలే మంగళగిరిలో నడిరోడ్డుపై హల్చల్ చేయగా పోలీసులు అఘోరీని అతి కష్టం మీద నిలువరించారు. మంగళగిరి హైవేపై బైఠాయించగా.. పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో ఆమె వారిపై దాడికి పాల్పడింది. అనంతరం తెలంగాణకు చేరుకుంది. ఈ క్రమంలోనే సంచలన వ్యాఖ్యలు చేసింది. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే.. తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని అఘోరీ మండిపడ్డారు. హిందూ దేవాలయాలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలకు నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అన్నారు. తెలంగాణలో తనను ఆపే మగాడు ఇంకా పుట్టలేదని పేర్కొన్నారు. తెలంగాణలో ఆలయాలు ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది. స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చింది. గో హత్యలను నివారించేందుకు పోరాడదామని చెప్పుకొచ్చింది.

పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు

నారాయణపేట : నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వృద్ధులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలో నెలనెలా సక్రమంగా పింఛన్ ఇచ్చేవారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీస్‌లో డబ్బులు ఇచ్చేవారని, ఈ నెల 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. పోలీసులు వృద్ధుల వద్దకు చేరుకొని రెండ్రోజుల్లో పింఛన్ ఇచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు నిరసన వ్యక్తం చేశారు.

అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి!

ఆసిఫాబాద్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 29 తేదీన కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థినిలు అనారోగ్యానికి గురి కాగా, అందులో కొందరి పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినిల పరిస్థితి మరింత క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అందులో ఒక విద్యార్థిని ఆరోగ్యం బాగుపడడంతో ఇంటికి పంపించారు. కాగా 9వ తరగతి చదువుతున్న చౌదరి శైలజ ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇంటెన్స్ కేర్ యూనిట్లో ఉంచి చికిత్స అందించినప్పటికిని సోమవారం చౌదరి శైలజ మృతి చెందింది. ఫుడ్ పాయిజన్ జరిగిన రాత్రి వసతిగృహ అధికారులు నిర్లక్ష్యం చేయడంతోనే శైలజ ఆరోగ్యం విషమించిందని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అప్పటికప్పుడు శైలజకు మెరుగైన వైద్యం అందితే ప్రాణం దక్కేవని అంటున్నారు. తరచుగా వసతిగృహాలలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని , అయినప్పటికిని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వసతి గృహాల నిర్వహణ అధ్వనంగా ఉండడం వల్లనే ఇలాంటి ఘటనలు ఎదురవుతున్నాయని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. శైలజ మృతికి కారకులైన అధికారులపై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి

అధికారుల నిర్లక్ష్యంతో బలి అయిన విద్యార్థిని శైలజ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని విద్యార్థ, గిరిజన, మాలి, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరుతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

27న జిల్లా కలెక్టరేట్ ముట్టడి

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి ప్రభుత్వ హత్య అని వామపక్ష ,విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు ఆత్మకూరి చిరంజీవి, దుర్గం దినకర్ , గుడిసెల కార్తీక్ , తిరుపతి ఆరోపించారు. జిల్లా అధికారులే విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఆశ్రమ పాఠశాలలో సంఘటన జరిగిన తర్వాత కొంత మంది అధికారులని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. కానీ విద్యార్థినీ ప్రాణాలు కోల్పోయిందని అన్నారు. జిల్లా లో ఆ విద్యార్థిని మృతికి కార్మికులైన ఐటిడిఓ పిఓ, డిటిడిఓ, ఏటిడిఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంఘటనకు బాధ్యులైన హెచ్ఎం వార్డులను రిమోల్డ్ సర్వీస్ చేయాలని, 27 తేదీన ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతోపాటు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

రేవంత్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైన విద్యార్థిని

హరీశ్‌రావు విమర్శ.. విద్యార్థికి కన్నీటి నివాళి

హైదరాబాద్, నవంబర్ 25 : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని వెంటాడుతదన్నారు. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిండు సీఎం రేవంత్ రెడ్డి. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందింది. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- బీఆర్ఎస్ మీదే కేసులా? కాంగ్రెస్ మీద ఉండవా!
- లంబాడీల జోలికి వస్తే రణమే..
- లగచర్ల ఘటనపై నియోజవర్గాల్లో ధర్నా
- అల్లుడు, అదానీ కోసం సీఎం పని చేస్తున్నాడు
- మహబూబాబాద్ మహాధర్నాలో కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని

లగచర్ల గ్వార్ మాటి గోస

చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు.

ఫార్మా విలేజ్ ఎవరి కోసం..

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి?

- అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 25 : సీఎం తీసుకున్న ఈ నిర్ణయంపై హరీష్ రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరిం చేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కూతురుతో సహా తండ్రి ఆత్మహత్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా శంఖారావం): అప్పుల బాధ, భార్య కూతురి అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి తన కూతురుతో సహా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన సోమవారం తెల్లవారుజా మున మూడు గంటల ప్రాంతంలో చోటుచేసుకుం ది. ఈ విషయం వెలుగులోకి రావడంతో పోలీసు లు, గజఈతగాళ్లతో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా ఐదు గంటల తర్వాత మృతదేహాలు బయటకు వచ్చాయి. దీనికి సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ బోయి గల్లీకి చెందిన రఘుపతి క్రాంతి (35), మానసలు దంపతులకు . 18 నెలల నేహాతో పాటు మరో ఆరు నెలల కూతురు ఉంది. రఘుపతి క్రాంతి ధర్మారంలోని గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన పెద్ద కూతురు నేహ (18 నెలలు) పుట్టినప్పటినుండే మెదడు సమస్య వ్యాధితో బాధపడుతుంది. దీంతో ఆమెకు గత కొన్ని నెలలుగా నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స జరిపిస్తున్నారు. దీంతోపాటు ఇటీవల కాలంలో క్రాంతి భార్య మానసకు రొమ్ము క్యాన్సర్ రావడంతో సర్జరీ జరిపించారు. వీరిద్దరికి అనారోగ్య సమస్యతో చికిత్స జరిపించగా భారీగా అప్పులు పెరిగిపోయాయి. చాలీచాలని వేతనంతో పాటు భార్య కూతురి అనారోగ్య సమస్య అందుకు చేసిన ఖర్చు అతనిని తీవ్ర మానసిక వేదనకు గురిచేసింది. ఇందులో భాగంగానే కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆదివారం నాడు తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నాడు. అందరూ నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున మూడు గంటలకు తన పెద్ద కూతురు నేహాను నిద్రలేపి ఫ్యాషన్ ప్రో బైక్ పై న్యాల్కల్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ తన బైకును నిలిపి న్యాల్కల్ మాసాని చెరువులో కూతురుతో సహా దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు రాసిన సూసైడ్ లో తాను జీవితంపై విరక్తి చెంది చనిపోతున్నానని అదేవిధంగా తన కూతురు మానసికంగా పడుతున్న క్షోభను చూడలేక ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్టు సూసైడ్ నోట్ రాసిపెట్టారు. నేను, నా కూతురుతో కలిసి న్యాల్కల్ చెరువులోనే ఆత్మహత్య చేసుకుంటున్నానని ఉదయం తర్వాత మా శవలను బయటకు తీయాలని సూసైడ్ నోట్ రాసి పెట్టడంతో దాని ఆధారంగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో మృతదేహాలు లభించడంతో పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రిలోని మార్చరికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ వెల్లడించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త కూతురి మృతదేహాలను చూసిన క్రాంతి భార్య మానసతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో బోయిగల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సంభాల్ కాల్పులపై దురదృష్టకరం

రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 25 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస, కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. “అన్ని పార్టీల మాట వినకుండా పరిపాలన అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది” అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ-ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. “శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు ” అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత
- పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్, నవంబర్ 25 : తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కారణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతుంది. తమిళనాడు శ్రీలంక తీరం వైపునకు వెళ్లి అక్కడ మరింత బలపడబోతోంది. ప్రస్తుత అల్పపీడన ప్రభావం కొంత వరకు కోస్తా ఆంధ్రపై కనిపిస్తోంది. ఆకాశం మబ్బులు పట్టి ఉంది. ఇది వాయుగుండంగా మారితే బుధవారం నుంచి శనివారం వరకు వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీలంక సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్న అల్పపీడనం దక్షిణ కోస్తాపై ప్రభావం చూపబోతోంది. ఈ సాయంత్రం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమపై కూడా ప్రభావం ఉంటుంది. వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు బలమైన గాలులు కూడా వీస్తాయి. దీంతో చలి తీవ్రత మరింతగా పెరగొచ్చు. సముద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు కారణంగా మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సముద్రంపై అల్పపీడన ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. రైతులు కూడా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, నవంబర్ 25 : కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

లగచర్ల ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

హైదరాబాద్,నవంబర్25 : లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదని, ఇది ఎస్సీ, ఎస్టీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి : విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ట్రైబల్ మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మతో కలిసి జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు ఎంపీడీవోలు ఎంఈఓలు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యలపై ఫోటోలతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటి కి అప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుభ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌక ర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్ పాఠశాలల్లో పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ లు హాస్టల్ వార్డనులదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికల అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎనర్జీ ఎస్, ఎం సి సి మరియు డిసిసి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు మాజీప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసుకోవాలని తాసిల్దారులను ఆదేశించారు. ఏ ఒక్క గృహం వదలకుండా 100 శాతం సర్వే పూర్తి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

Sri JITESH V.PATIL
I.A.S.
Collector & District Magistrate

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 న (శనివారం) రైతు దినోత్సవ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కు విచేయుచున్న యెనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం అమిస్తాపూర్ గ్రామమునందు సభా ప్రాంగణం లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ జానకి మరియు కలెక్టర్ విజయేందిర బోయి ఈ కార్యక్రమంలో రఘునందన్ రావు, ఐఏఎస్ వ్యవసాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రం, శ్రీనివాస్ రాజు ఐఏఎస్ ప్రభుత్వ సలహాదారు (సీఎంఓ), గోపి ఐఏఎస్ కమిషనర్ వ్యవసాయం శాఖ, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి
మహబూబ్‌నగర్ అర్బన్ మండలం

వినతిపత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్

- **డాక్టర్ బండి విజయ్ కుమార్**

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : గత 20 ఏళ్ళు గా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోజర్నలిస్ట్ లు గా పని చేస్తున్న వారందరికి గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్రూ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తామని మాజీ మంత్రి తమ ప్రభుత్వ హయాంలోనే కట్టిస్తామని చెప్పి ఉన్న పట్టాలను వాపస్ తీసుకొని మాయమాటలు చెప్పి నేటికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండి విజయకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి అనుచరులకు, ఉద్యోగ కుట్టుంబాల వాళ్లకు, ఎలాంటి అర్హత లేని వాళ్లకు పట్టాలు ఇచ్చి మాజీ మంత్రి అండ చూసుకొని అదనంగా రెండు, మూడు పట్టాలు పోంది, ఇంకా అదనంగా స్థలాలను ఆక్రమించు కొని. కబ్జా చేసుకొని ఉన్న, బినామీ తో పాటు అక్రమంగా ఆక్రమించిన జర్నలిస్ట్ ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రా నిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మెట్టు కాడి ప్రభాకర్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బండి విజయ్ కుమార్, గోపాల్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం గోపాల్ లు స్థానిక ఎం ఆర్ ఓ కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- **నవంబర్ 26న చేలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయండి**
- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్**

వారిధి న్యూస్ ఆత్మకూర్ : సిఐటియు అమరచింత మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కరపత్రలను సిఐటియు నాయకులతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ. అనేక త్యాగాలు, రక్తపు మారకాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ పార్లమెంటులో ఎలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయి. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కింది. శ్రామిక సంబంధాల కోడు చట్టంతో సమ్మె హక్కును కాల రాస్తున్నది. పని పరిస్థితుల కోడులతో పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి చేస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దే లేకుండా చేసింది. సుమారు 47 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఈ వెల్ఫేర్ కోడులతో బానిసత్వంలోకి నెట్టబడ్డారు. మోటర్ వర్కర్స్ కు తీవ్రంగా నష్టం కలిగిస్తున్న 2019 ఎంవి యాక్ట్ ను సవరించాలి. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలి. నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలి. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26,000. పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలి. కాంట్రాక్టు విధానం రద్దుచేసి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించే హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అనేక రకాల డిమాండ్ల సాధన కోస%శీ% 2024 నవంబర్ 26న నిరసనలకు కార్మిక సంఘాలు. ఎస్ కే యం ల అఖిలభారత పిలుపును తెలంగాణ రాష్ట్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు మరియు ఇతర ప్రజాసంఘాల భాగ్య సమయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీలు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుచ్చన్న,డి, నర్సింహా, పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖనిలో 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ

వారధి న్యూస్, గోదావరిఖని : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, 75వ. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు. సోమవారం నాడు మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య ను తన క్యాంప్ ఆఫీసులో కలిసి, భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది. గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, మాట్లాడుతూ , బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే నేడు దేశంలోని సకలజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. దళిత బహుజన సామాజిక వర్గాలు అనగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా, విద్యాపరంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా చైతన్యవంతులై ఎదిగాలన్నదే బాబాసాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యమని, తద్వారా రాజ్యాధికార దిశగా నడవాలన్నారు. 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 26వ. తేదీ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన డిసెంబర్ 6 వరకు, భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం ఆత్మగౌరవ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. 26వ. తేదీన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ ను, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కాసిపేట లింగయ్య, సోమవారం సత్యనారాయణ, తోపాటు వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల దళిత సంఘాల నాయకులను, మేధావులను అన్ని వర్గాల వారిని ఆహ్వానించడం జరిగిందని, సకల జనులందరూ కుల మతాల కవితంగా పాల్గొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగుగురాళ్ల కిష్టయ్య, జిల్లా కోకన్వీనర్ గద్దల శశిభూషణ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి, ఏకు శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు ఎస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు : సిపిఐ

వారధి న్యూస్, ఆత్మకూర్ : వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని కొంకన్ వాని పల్లి గ్రామం వరకు వీటి రోడ్డు మరమ్మతు పనులను నాసిరకంగా చేస్తున్నారని కొంకనివానిపల్లి సిపిఐ గ్రామ నాయకులు ఆరోపించారు. సోమవారం బీటీ రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్న స్థలంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ సిపిఐ గ్రామ నాయకులు ఆటో అంజి, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు మరమ్మతు పనులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. 9 లక్షల రూపాయలతో చేపట్టే ఈ మరమ్మతు పనులు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు. మరమ్మతు చేసిన వెంటనే వాహనాలు వాటిపై తిరిగిన ఒక్క రోజుకే పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. కంకర రాళ్లు తేలిపోయాయని వెంటనే కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లి వెంకటేష్ రాములు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి

- **జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

వారధి న్యూస్ మహబూబ్‌నగర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం జడ్చర్ల లో డా.బి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల,శ్లోక పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో సేకరించిన వివరాలు డేటా ఎంట్రీ కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు.

P.S. PAPANNAPET
Dist. MEDAK

సీఈఐఆర్ పోర్టల్‌తో చరవాణిల రికవరీ సూపర్

- **మొబైల్ ఫోన్లను అందజేసిన ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్**
- **పోర్టల్ ద్వారా సత్వరం అయిన రికవరీ**

వారధి న్యూస్,పాపన్నపేట: పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న, చోరీకి గురైన సెల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు స్థానిక ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ%ొ % ఎక్కడైనా సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణా లో తక్షణమే పిర్యాదు చెయ్యాలని చెయ్యాలన్నారు. ఇటీవలే వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. ఫోన్ పోయినా

వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

- **హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్**

వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో, నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ తో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా లోని హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి , నర్సాపూర్ పట్టణంలోని 5 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. లింగ్ సాన్ పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ నరసింహులు , ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహసిల్దార్ సింధూ రేణుక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల సంఘంతో యాజమాన్యం నిర్మాణాత్మక సమావేశం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ నందు సోమవారం సింగరేణి సంస్థ అధికారులతో సింగరేణి యాజమాన్యం సింగరేణి అధికారుల సమస్యలపై ఇతర సమస్యల పరిష్కారం కొరకు నిర్మాణాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నిర్మాణాత్మక సమావేశానికి ముఖ్య అతిథులుగా సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) అండ్ ఆపరేషన్స్ డి.సత్యనారాయణరావు, డైరక్టర్(పి అండ్ పి) అండ్(పా) జి.వేంకటేశ్వర రెడ్డి హాజరై అధికారులు సింగరేణి సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించటంలో విశేష కృషి చేశారని తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో అధికారుల సంఘం నాయకులు అధికారులకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన పిఆర్పి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని అధికారులకు సంబంధించిన పదోన్నతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఇతర సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సి ఎస్ ఆర్ బెనెడిక్ట్ నికోలస్, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం(సి పి పి)ఏ.మనోహర్, జిఎం(ఎఫ్ అండ్ ఏ) ఎం.సుబ్బారావు, సిఎంఓ పి.సుజాత, అధికారుల సంఘం ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పి.నరసింహులు, ఇతర నాయకులు పి.రాజీవ్ కుమార్, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, రాజా గోపాల్, ఈ.నరేష్ ఇతర జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు తరలిరండి

- **మాలల సింహగర్జన వాల్ పోస్టర్ విడుదల**

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: డిసెంబర్ 1 తేది న హైద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్ లోమాల మహానాడు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి,ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది, భారీ బహిరంగ సభ కు వెళదిగ తరలి వచ్చి విజయవంతం చేయాలని అచ్చంపేట డివిజన్ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం, పిలుపు నిచ్చారు. మాలల ముఖ్య కర్తల సమావేశం వంగూర్, మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిర్మలేష్ గృహంలో నిర్వహించారు. సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎనుపోతుల అనిల్, మండరీ ప్రభాకర్, సాల్వది అంతయ్య, దొడ్డివిష్ణు,ఎర్రతిరుమలేష్, సాల్వధి, నందు, ముద్ద మల పాండు, కాలే చెన్నయ్య, దొడ్డి భగవంతు, నారాయణ పుల్ల య్య, పెరుముల శివ పున్నంశ్రీశాలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ తదితరలు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలపై చర్యలు తీసుకోవాలి

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 80 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి అయినందున పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వే లో వివరాలు నమోదు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ అధికారుల ద్వారా మాప్ అఫ్ రౌండ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. రేపు పంచాయతీ రాజ్ గ్రామీనాభివృద్ధి శాఖ ద్వారా అన్ని జి.పి.లలో నేడు మంగళవారం ప్రజా విజయోత్సవాలు నిర్వహించి ఈ.జి.ఎస్ పనులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి ఈ.జి.ఎస్ పనులు ప్రారంభించాలని సూచించారు.

ఇక ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం ఆ మిస్తా పూర్ లో రైతు సదస్సు నిర్వహణ,30 న భారీ సభ నిర్వహణ, ఈ సభ లో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు..ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖల చే 150 పై బడి స్టాల్ లు ఏర్పాటు చేసి ఆధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం,యంత్రాలు ప్రదర్శనలు, లైవ్ డెమో లు నిర్వహిస్తారని అన్నారు.స్టాల్ ఇన్చార్జి డి.ఎఫ్. ఓ ఉంటారని,డి.ఆర్. ఓ సమన్వయ అధికారి గా వ్యవహరిస్తారని,అదనపు కలెక్టర్ లు పర్యవేక్షణా చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు, జడ్పీ సీఈవో వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

వారధి న్యూస్, మహబూబ్ నగర్: వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, నవాబ్ పేట మరియు హన్వాడ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్స్ రికార్డ్స్ లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. మొదటగా ననవాబ్ పేట పోలీసు స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్సై కి సూచనలు జారీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%o% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సై కి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పరదర్శక ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ పాల్గొన్నారు.

మహా ధర్నాకు కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

వారధిన్యూస్, మహబూబాబాద్ ప్రతినిధి : లగచర్ల ఘటనకు వ్యతిరేకంగా గిరిజనులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు మేఘ్యాతండా నుంచి కదం తొక్కిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు. సోమవారం మాజీ మంత్రులు రెడ్యానాయక్, మానుకోట బీఆర్ఎస్ అధ్యక్షులు కవిత ల ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండలంలోని మేఘ్యాతండా గ్రామం నుంచి మహాధర్నకు సోషల్ మీడియా అధ్యక్షుడు బాధావత్ సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా మహాధర్నకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ లంబాడీలపై దాడులు చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, నిలబడబోదని భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ దేనని దిమా వ్యక్తం చేశారు. గెలిసి సంవత్సర కాలం పూర్తికావస్తున్నప్పటికీ పిడికెడు మట్టి కూడా పోయలేకపోయారని ఏదేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసి కాంగ్రెస్ నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్యానాయక అభిమానులు గ్రామ అధ్యక్షులు భూక్య చిరంజీవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, వీరన్న, కృష్ణ, రెడ్డి, రఘు, శ్రీకాంత్, భద్రు, బిక్కు, లాల్ సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : జడ్చర్ల మున్సిపాలిటీ కి నీటి సరఫరా జరుగు మల్లెబోయినపల్లి నీటి శుద్ధి కేంద్రం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ గ్రిడ్ ఇ ఇ వెంకట రెడ్డి మరియు జడ్చర్ల మునిసిపల్ కమిషనర్ లక్ష్మ రెడ్డి గార్లతో చర్చించి రాబోయి రోజులలో నీటి సరఫరా సమస్యలు రాకుండా తగ్గ జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా మహబూబ్నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కుడా మిషన్ భగీరథ నీరు సరిపడా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ రిపేర్ లో ఉన్న స్టాండ బి పంపును వెంటనే రిపేర్ పూర్తి చేసి అందుబాటులో ఉండేలా చూడాలి అని సూచించారు.కలెక్టర్ తో పాటు మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లా కరాటేలో గోల్డ్ మెడల్

- **జాతీయ స్థాయికి కూడా ఎంపికయ్యాడు**

వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో : రాష్ట్రస్థాయి68 ఎస్జిఎఫ్ గేమ్స్ లో అబ్దుల్లా కరాటే లో గోల్డ్ మెడల్ సాధించాడని కరాటే మాస్టర్ నాగేష్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు రామగుండం పెద్దపల్లి లో (స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయికరాటే గేమ్స్లో మెదక్ చెందిన ఎస్.కె అబ్దుల్లా గోల్డ్ మెడల్ సాధించి హెవీ వెయిట్ కేటగిరిలో అబ్దుల్లా గోల్డ్ మెడల్ సాధించాడు వచ్చేనెల ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి ఎస్జిఎఫ్ క్రీడలలో మన తెలంగాణ రాష్ట్రం తరపునుంచి పాల్గొనుట కు స్థానం దక్కించుకున్నాడు అబ్దుల్లా గత 9 సంవత్సరాలుగా స్థానిక గుల్షన్ క్లబ్ లో సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వద్ద శిక్షణ పొందుతున్నాడు అబ్దుల్లా గత సంవత్సరం ఎస్జీఎఫ్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించాడు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మాస్టర్ నగేష్ వద్ద శిక్షణ తీసుకుంటూ పట్టు వదలకుండా ఈసారి జాతీయస్థాయిలో పాల్గొనుటకు స్థానం సాధించాడు అబ్దుల్లా జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనందుకు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనందుకు పలువురు క్రీడాకారులు ప్రశంసించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

వారధి న్యూస్, పాపన్నపేట: మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామం లో బాధితులకి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు అద్వర్యం లో సోమవారం నాడు పాపన్నపేట పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు బాధితులకి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి నుండి కొంత ఉపశమన దొరికిందని భాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలక్షప్ప, నరేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, బొల్లి మల్లయ్య, ఎండీ గౌస్, ఎండీ చోటు కలీం, దోమకొండ కిషన్ రెడ్డి, కుమ్మరి పోచయ్య, లక్ష్మణ్, విటల్, ఆబెద్, దుర్గేష్, లాలయ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలి, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి

- **వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి**

వారధి న్యూస్, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి వికలాంగుల పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్పి ఆర్డి సంఘం సభ్యులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ 6000కు, వృద్ధులు మరియు వితంతువుల పెన్షన్ 4000కు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా ఆ హామీలను అమలు చేయకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు. పెన్షన్ పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తోందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్య పార్టీ బర్ల ఆంజనేయులు, డి.ఎస్.పి పార్టీ రవిందర్, వికలాంగుల సంఘం ఎన్ పి ఆర్ డి కి మద్దతు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి, నర్సింహ్ములు, రవిందర్, రఘువేదర్, మల్లేష్, జంగయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలన సంబరాల్లో ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన : అదనపు కలెక్టర్

వారధి న్యూస్, వనపర్తి : ప్రజాపాలన సంబరాల సందర్భంగా నవంబర్ 26న వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ ద్వారా కొత్త పనులకు శంకుస్థాపన చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో వెబ్ ఎక్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు లేదా మండల అధికారులు పంచాయతీ సెక్రటరీలతో కలిసి పనుల శంకుస్థాపన చేయాలని సూచించారు.

హరిత వన మహోత్సవంలో పాల్గొన్న వారికి సన్మానం

2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉపాధి హామీ పనుల్లో అత్యధిక రోజులు పనిచేసిన వారిని, మల్టీ పర్పస్ వర్కర్లను, హరిత వన మహోత్సవంలో అత్యధిక మొక్కలు నాటిన లేబర్‌లను గుర్తించి నవంబర్ 26న సన్మానం చేయాలని నిర్ణయించారు. సంపూర్ణ డేటా నమోదు, సప్లిమెంటరీ ఓటరు జాబితా సమావేశాలు ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను నవంబర్ 30లోపు ఆన్లైన్‌లో పూర్తి చేయాలని, అవసరమైతే డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఖ్య పెంచాలని సూచించారు. డేటా ఎంట్రీలో వెనుకబడిన మండల అధికారులను వివరణ కోరారు. అలాగే, నవంబర్ 27న అన్ని మండలాల్లో సప్లిమెంటరీ ఓటరు జాబితా పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, వాటి నిర్ణయాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పి.డి. ఉమాదేవి, జడ్పీ సీఈ ఓ. యాదయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

కంపేని ఇన్వాయిస్ ఉన్న విత్తనాలనే రైతులకు అమ్మాలి : మండల వ్యవసాయ అధికారి సైదులు

వారధి న్యూస్, పెబ్బేరు: పెబ్బేరులోని విత్తన దుకాణాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి సైదులు తనిఖీ చేశారు. పట్టణంలోని మల్లికార్జున పర్టిలైజర్స్, మహేష్ ట్రేడర్స్, అన్నపూర్ణ ట్రేడర్స్, నందిని ట్రెడర్స్ లను తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన కంపెనీ ఇన్వాయిస్ బిల్లు ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని దుకాణాదారులకు తెలిపారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో విత్తనాల వేసే పద్ధతులపై తగు సూచనలను ఇవ్వాలని దుకాణం యజమానులకు తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

- **జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు**
- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
- **నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించండి**
- **కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**
- **కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల**

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి : రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన తోపాటు కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. సభ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రివర్గ సంపూర్ణ సహకారం అందిస్తోందని ప్రజల దీర్ఘకాలిక సమస్యలతో పాటు ఎన్ఎండిసి, మైనింగ్ యూనివర్సిటీ కేటీపీఎస్ విద్యుత్ ప్లాంట్ వంటి ఏర్పాటు అంశాలను ప్రభుత్వం ముందు ఉంచానని జిల్లా కేంద్రం అభివృద్ధి సాదించేందుకు మరింత దోహదపడుతుందని ప్రభుత్వం ప్రేత్యేక ధ్రుష్టి సారించి సహకారం అందించాలని కోరారు. ప్రతిపాదనలో ఉన్న అభివృద్ధి పనులకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్ మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్,ఐటీసీ, హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,గోదావరిని నౌకాయానికి ఉపయోగించుకున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ. 400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించేదాక వదిలిపెట్టం

- **రేవంత్ రెడ్డి వచ్చాక రైతు బంధు ఎగొట్టిండు,బొనస్ బోగస్ చేసిండు**
- **వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు,420 హామీలిచ్చారు,ఒక్క హామీనైన నెరవేర్చారా**
- **మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలు ను మోసం చేస్తే అక్కడి బిడ్డలు బుద్ధి చెప్పారు**
- **లగచర్లలో దళిత,గిరిజన రైతులపై రేవంత్ సర్కారు అనుసరించిన తీరుకు నిరసనగా మహబూబాబాద్ లో ప్రసంగించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

వారధి న్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి: లగ చర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా ను నిర్వహించారు, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ పై నిప్పులు చెరిగారు. అల్లుడు, అదానీ కోసమే పేదల భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాలపై మోడీ సర్కారు ఇది వరకే రైతుల పవర్ చూసిందని గుర్తు చేశారు. అలా రేవంత్ కూడా అవుతుందని హెచ్చరించారు,14 ఏళ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందన్నారు అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలనీ అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు.వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు.9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది.మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే.. లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ గారు ప్రశ్నించారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవనీ కోసం ఫార్మా విలేజ్, తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా, ఒక్క హామీనైనా నెరవేర్చారా, ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్ వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుండేనా, రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండు. పింఛన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా, మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా: రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు, కేసులు మా మీద మాత్రమే పెడుతారా, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా..?

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా, మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మనుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నాం. వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్,ఎర్రబెల్లి దయాకర్ రావు, జి జగదీష్ ,మాజీ ఎంపీ, మలోత్ కవిత,ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు,పోచం పల్లి శ్రీనివాస్,మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్,రెడ్యా నాయక్, భానోత్ హరిప్రియ,మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి,,నన్నపనేని నరేందర్, పెద్దీ సుదర్శన్ రెడ్డి,తాటి కొండ రాజయ్య, పాడి కౌశిక్ రెడ్డి,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,పల్లా రాజేశ్వర్ రెడ్డి, చల్లా ధర్మా రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ బిందు,మున్సిపల్ చైర్మన్ రామోహన్ రావు, ఫరీద్, యాళ్ళ మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

ప్రజావాణికి 43 ఫిర్యాదులు

- **కలెక్టర్ బాదావత్ సంతోష్**

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (43) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామిని దర్శించుకున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వారధి న్యూస్, వనపర్తి : మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సోమవారం దర్శించుకున్నారు. రాచాలకు ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ, “పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టడం సీఎం మరియు స్థానిక ఎమ్మెల్యే దృఢ సంకల్పానికి నిదర్శనం” అని తెలిపారు. అయితే, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చెప్పారు. అలాగే, నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, నగేష్ పాల్గొన్నారు.

ఆదివాసి గ్రామాలను ఐటీడీఏ పీవో పర్యటించాలి

- **ఆదివాసి సమస్యలను పరిష్కరించాలి**
- **జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

వారధి న్యూస్, ములుగు ప్రతినిధి: ములుగు జిల్లా (నూగూరు) వెంకటాపురం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కమిటీ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాయి హాజరై మాట్లాడుతూ. ఆదివాసి గ్రామాలను గాలికి వదిలేశారని, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది అన్నారు, ఏటునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గ్రామాల్లో పర్యటించి. ఆదివాసి భూ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల భూములను వలస గిరిజనేతలు దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో కనీసం చిన్న పిల్లలకు విద్య బోధన నేర్చుకునే అంగన్వాడీ భవనాలు కూడా లేవని, ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ మళ్ళీ అంధకారంలో నెట్టేస్తున్నారని ఆయన అన్నారు. ఇది కేవలం ప్రాజెక్ట్ అధికారి ఆదివాసీ గ్రామాలను పర్యటించి సమస్యలను తెలుసుకోకోపోవడం వల్లే అని ఆయన ఆరోపించారు. ఐదు షెడ్యూల్ ప్రాంతంలో జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీలు ఉద్యమించాలని లేదంటే గిరిజనేతరులు ఆదివాసి చట్టాలను పాతర పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల భూ సమస్యలపై ఎటునాగారం ఐటిడిఏ స్పందించి ఆదివాసీ సమస్యల పై శ్రద్ధ చూపాలని అన్నారు. లేని పక్షంలో ఆదివాసీ సమస్యల పై ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్ నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- **ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో జగిత్యాల రూరల్, అర్బన్ మండలానికి చెందిన 148 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.37 లక్షల విలువగల చెక్కులను,49 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ. 49 లక్షల 5 వేల చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. రూ.100 కోట్ల తో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను చల్ గల్ లో ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఏకకాలంలో రూ.18 వేల కోట్ల తో రైతు రుణ మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే అన్నారు. సాంకేతిక కారణాలతో కొందరి రైతులకు రుణ మాఫీ కాలేదని తప్పనిసరి గా రుణ మాఫీ పూర్తి చేస్తామని అన్నారు. అందరికీ అన్నీ వేళలా అందుబాటులో ఉంటా అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ ఛైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు,మాజీ పాక్స్ ఛైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్,మాజీ సర్పంచులు ఫోరం అద్యక్షులు చెరుకు జాన్, గొడిసెల గంగాధర్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

- **గ్రామాలలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలి**
- **రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

వారధి న్యూస్, గోదావరిఖని : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి, విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అని అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు, ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి, గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది, అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై

కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

వనపర్తి జిల్లాలో విద్యా వికాసానికి స్వచ్ఛంద సంస్థల సహాయం శుభపరిణామం

- **అదనపు కలెక్టర్**

వారధి న్యూస్, వనపర్తి : వనపర్తి జిల్లాలో విద్యా వికాసానికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించడం శుభపరిణామమని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నిర్మాణ్ పాట్నర్ షిప్ మేనేజింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు మౌలిక సదు-పాయాల కల్పనలో భాగంగా సోమవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అదనపు మరుగుదొడ్లు, డైనింగ్ షెడ్ల ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్యార్థినులకు అవసరమైన మౌలిక సదుపాయాలను

Supported by
vivifi
Facilitated By
Telangana Social Impact Group (T-SIG)
SCHOOLS' INFRASTRUCTU DEVEL
PROG
KASTURBA GANDH
APARTHY
YAS
NEEPAN

కల్పిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి పట్టణ కే.జి.బి.వి.లో మరుగుదొడ్లు నిర్మాణం, డైనింగ్ షెడ్ నిర్మాణం పూర్తయ్యాయని, వీపనగండ్ల కే.జి.బి.వి.లో సెప్టింక్ ట్యాంక్, పెద్దమందడి కే.జి.బి.వి.లో మురుగు నీటి కాలువ నిర్మాణం నిర్మాన్ సంస్థ సహకారంతో పూర్తయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ. శుభలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అర్చన, సురేష్, మేరీ మెర్సీ, గంప నిఖిల్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల,కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు , మధు సూధన్,ఎన్. శ్రీనివాస్,జివాకర్ ,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డి.ఆర్.డి.ఓ రఘు వరణ్, సంబందిత జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి కేసు నమోదు : ఎస్సై నరేందర్

వారిధి న్యూస్ ఆత్మకూరు : సోమవారం మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన తెలుగు శ్రావణి భర్త పరుశరాములుహోవయసు 30 సంవత్సరాలు అనుమానాస్పద స్థితిలో తన ఇంటిలో ఎవరు లేని సమయంలో చిరతో ఉరి వేసుకుని మరణించడం జరిగింది. హో ఇట్టి సంఘటన పై మృతురాలి తండ్రి దుప్పల్లి పోశన్న ఆత్మకూరు గ్రామం ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త పరశురాములు అక్క నరసమ్మ అన్న నరసింహ మేనమామ చికెన్ వెంకటయ్యులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. మృతురాలికి ఒక కూతురు 11 సంవత్సరాలు, కొడుకు ఏడు సంవత్సరాలు ఉన్నట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

టిఆర్ నగర్ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి టి.ఆర్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ 47 ల్,48 వార్డులలో రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ లో టి.ఆర్ నగర్ కలపడం వల్లనే నేడు కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. 45 ఏండ్ల క్రితం ఏర్పడ్డ టి ఆర్ నగర్ కాలనీ లో తాగు నీరు సమస్య లేకుండా చేశామని తెలిపారు. దాదాపు 250 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరి,120 మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల నియోజకవర్గానికి 29 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయని అన్నారు. మెడికల్ కాలేజి,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు తో జగిత్యాల విద్య, వైద్యానికి హబ్ గా మారనుందని తెలిపారు. జగిత్యాల పట్టణంలో న్యాక్ తో పాటు స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ స్కిల్ యూనివర్శిటీ కి అనుసంధానం చేయటం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దోరుకుతాయని అన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి ఇంటికి తాగు నీరు సదుపాయం కల్పిస్తామని,అన్ని కుల, మత వర్గ తేడా లేకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల అభివృద్ధి కి సహకారం అందిస్తారని అన్నర్మ్ విమర్శించే నాయకులు ముందు వారి నియోజకవర్గాలలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏ.ఈ శరన్, నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..

నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు. నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే. పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది. వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్ఎస్ఎస్ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు.

మహా పీఠంపై ఎవరు?

తెరపైకి కొత్త ముఖాలు !

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' బంపర్ మెజార్టీ సాధించింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతు ఇస్తారా?ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది. హారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. మహా వికాస్ అఘాడి పరిస్థితీ అదే. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు. అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు. అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. 'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేము. బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చు. అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శివసేన, ఎన్సీపీలో సీఎం అభ్యర్థులు ఒక్కొక్కరే ఉన్నారు కానీ బీజేపీలో ఆ సంఖ్య పెద్దదే. ఫడణవీస్ కాకుండా వినిపించే మరో పేరు వినోద్ తావ్డే. రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు 'ఎదిగిన' వినోద్ తావ్డే 2014 నుంచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాగలరా? ఎన్నికలకు కేవలం ఒక రోజు ముందు, గోరేగావ్‌లోని వివంతా హోటల్ దగ్గర తావ్డే డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ బహుజన్ వికాస్ అఘాడి కార్యకర్తలు వినోద్ తావ్డేను చుట్టుముట్టారు. ఈ కేసు జనం నోళ్లలో నానింది. ఈ కేసు కారణంగా వినోద్ తావ్డేతో పాటు బీజేపీకి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు, మహాయుతి కూటమి అధికారంలోకి వస్తే పాత ముఖాన్ని తిరిగి తీసుకురావచ్చు లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఇవ్వవచ్చు అని తావ్డే అన్నారు. ఆయన ప్రకటన తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది. వినోద్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆసక్తిగా ఉన్నారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, వినోద్ తావ్డే ఇప్పుడు ముఖ్యమంత్రి కాగలరా అనేది కాలమే నిర్ణయించాలి. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే పేర్లు చర్చలో ఉన్నాయి. ఖడ్సే ప్రస్తుతం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో ఉన్నారు. దాంతో ఆయనకు ఇప్పుడు ఎలాంటి అవకాశం లేదు. పంకజ ముండేకు కూడా అవకాశం రావొచ్చని అంటారు కొందరు విశ్లేషకులు. లోక్‌సభ ఎన్నికలలో పంకజ ముండే ఓడిపోయారు. అయినప్పటికీ మహారాష్ట్ర బీజేపీలో ఆమె కీలక మహిళా నేత. ముఖ్యమంత్రి పదవికి మహిళా నేతలను పరిగణనలోకి తీసుకుంటే ఆమె ముందుంటారు. అయితే, మహారాష్ట్రలో బీజేపీ కొత్త ముఖంతో ప్రయోగాలు చేసే అవకాశాలు తక్కువే.

కుటుంబ సర్వే చేసుకోని వారు తమను సంప్రదించండి

షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న

వారధి న్యూస్, షాద్ నగర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ కుల గణన సర్వే, షాద్ నగర్ పురపాలక సంఘంలోని 28 వార్డులలో, మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ తమ వివరాలను తప్పకుండా నమోదు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకన్న కోరారు. తమ వివరాలు ఇప్పటివరకు నమోదు చేయించని వారు లేదా సర్వే సమయంలో అందుబాటులో లేని వారు, రాంచందర్ రావు (సీనియర్ అసిస్టెంట్) ఫోన్ నెంబర్ 9959909909 ద్వారా లేదా పురపాలక కార్యాలయాన్ని సంప్రదించి, సంబంధిత ఎన్యూమరేటర్ వద్ద వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం ప్రజల సామాజిక-ఆర్థిక స్థితిగతులను విశ్లేషించి, ఆయా ప్రణాళికలను అమలు చేయడానికి ఉపయోగపడే ముఖ్య సమాచారం సేకరిస్తోంది. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం

- మన భూములను మనమే పరిరక్షించుకుందాం.!
- అసైన్డ్ భూమి సమితి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

వారధి న్యూస్, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ అసైన్డ్ భూముల పరిరక్షణ మరియు నిర్వహణ కోసం తెలంగాణ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ కీలక ప్రకటన చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలు అసైన్డ్ భూములపై ఉన్న సమస్యలను పరిష్కరించడంలో మరియు బాధితులకు సహాయం అందించడంలో ప్రధాన పాత్ర పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు సమగ్ర సమన్వయంతో భూముల పరిరక్షణకు ఈ కమిటీలు పని చేస్తాయని శ్రీకాంత్ వివరించారు. ఈ ప్రయత్నం తెలంగాణ రాష్ట్రంలో అసైన్డ్ భూముల చట్టబద్ధమైన హక్కులను కాపాడటానికి మరియు భూమి రక్షణ కోసం బాధితులకు ఆర్థిక, న్యాయ పరమైన మద్దతు అందించడంలో కీలకంగా నిలుస్తుందని తెలిపారు. మరింత సమాచారం కోసం మొబైల్ నెంబర్ 9177877108 సంప్రదించాలని కోరారు.

రేపటికి వాయిదా పడ్డ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 25 : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టను న్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

చేతిరాత

నవ్వితే ముత్యాలు రాలినట్టు
రాస్తే రతనాల పంట అక్షరాలు కొందరివి

వాడుక పదాల లేఖనం
వేడుక విందు భోజనం
వేగముగా రాసే కర్సివ్ రాత
గుండెలపై కణకణలాడే నిప్పులాంటివి
బ్యాండేజీలు కట్టినట్లుండే అక్షరాలు
టప్ మనీ అరిపోయే వీధి దీపాలు
చేతిరాత హృదయ సౌందర్యానికీ గుర్తు

వైయుక్తిక వ్యత్యాసముల వల్ల
ఏ రాతలు ఒక్క రీతి కావనట్లు
ఏ మనుషుల ఆలోచనలు ఒక్కటీ కావు
పొలములో పిచ్చి మొలకలు నాటినట్లు
వైద్యుల ప్రిస్క్రిప్షన్ లో గీతల్లా
రాసే రాతలు ఏ గ్రాఫాలజీ కీ అందనివి

పరిమితులున్న శరీరకృతితో మెరిసే వర్ణాలు
రకరకాల భంగిమలతో,చిందరవందరయితే
ఆకస్మిక అవరోధాలు ఎదురవుతాయట
సరిహద్దులను విస్తరించే రాతలు
సరిపెట్టుకొని మనస్తత్వానికి సూచికలు

అదే పనిగా అభ్యాసము చేస్తే
నిండు రాతదనం కాదు అసాధ్యం
రాతలు ఇలానే ఉండాలనేం లేదు, గానీ
చేవ్రాలు చూసి ముగ్ధులైపోవాలి
చదివితే హత్తుకోవాలనిపించాలి
రాతలు పుష్పాలుగా వికసించాలి
కలము హలముగా మారి
కనకమును కురిపించాలి

రాతలు దీపాలుగా వెలిగి
కావ్య గానములో మెరిసిపోవాలి,కానీ
చందన సువాసనగా పరిమళించాలి, కానీ
ధగధగలాడే రాతలు
కుదరైన అక్షరాలు కరువైపోయాయి నేడు

అందమైన లేఖనం రాయడం కష్టము గానీ
అందముగా,ఆనందముగా బతకడానికి
సాధన అవసరము లేదు, సంతృప్తి చాలు



డా.ఐ.చిదానందం
చరవాణి – 8801444335

భోజనం చేతితో తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

తెలుగు వారింట భోజనాలంటే నేలపై కూర్చుని.. అరటి ఆకులో పప్పు, అన్నం, వేడివేడి నెయ్యి, ఆవకాయ, చిల్లె గారె, గట్టి పెరుగు, పాయసం, సాంబార్.. ఒకదానిక తర్వాత ఒకటి చేతులతో తీసుకుని నోట్లో పెట్టుకుని ఆరగిస్తుంటే.. ఆ హాయి తినేవాళ్లకే తెలుస్తుంది. కానీ నేడు ఈ దృశ్యం ఎక్కడా కనిపించడం లేదు. ఒకప్పటి సంప్రదాయ భోజనానికి, నేటి లైఫ్‌స్టైల్‌కి చాలా తేడా ఉంది. సాధారణంగా మనం ఆహారాన్ని మన చేతులతో తింటాం. కానీ ఇప్పుడు చెంచాలతో తినడం అంతా ప్రారంభించారు. ఈ పద్ధతి ఇంటా, బయటా.. చిన్నా, పెద్దా అందరూ ఫాలో అవుతున్నారు. చేతులతో తినాలని ఉన్నా ఎదుటివారు ఏమనుకుంటున్నారో? అనే భావనతో స్పూన్లు వాడేవారూ ఉన్నారు. కానీ ఇటీవలి కొన్ని పరిశోధనల ప్రకారం.. పెద్దల సంప్రదాయాన్ని అనుసరించడమే మంచిదని చెబుతున్నాయి. తద్వారా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చుట. చేతులతో తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదం ప్రకారం.. చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల మన జీర్ణశక్తి పెరుగుతుంది. అలాగే ఆహారాన్ని వేళ్లతో తాకగానే.. మనం తినడం ప్రారంభించినట్లు మెదడుకు సందేశం వస్తుంది. ఈ సంకేతాల కారణంగా కడుపు, జీర్ణవ్యవస్థ అవయవాలు పనిచేయడానికి సిద్ధంగా ఉంటాయి. అలాగే మనం చేతులతో తినడం ద్వారా మనం ఏమి తింటున్నాము? ఎంత తింటున్నాం? అని తెలుసుకోవడం జీర్ణక్రియకు సహాయపడుతుంది. చేతులతో భోజనం తినడం వల్ల రక్త ప్రసరణకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే చేతులతో భోజనం చేసేటప్పుడు వేళ్లు, చేతి కండరాలు బాగా కదులుతాయి. కాబట్టి ఇది శరీరంలో రక్త ప్రసరణకు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. ముఖ్యంగా చేతులతో ఆహారాన్ని తినడం వల్ల కొన్ని ప్రయోజనకరమైన బ్యాక్టీరియా శరీరంలోకి వస్తుంది. ఈ బాక్టీరియా శరీరంలోని కొన్ని వ్యాధికారక ఇన్ఫెక్షన్ల నుంచి మనలను రక్షిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని కూడా ప్రభావితం చేస్తుంది. ఆహార గ్లైసెమిక్ సూచిక నియంత్రించబడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా తిన్న తర్వాత కడుపు నింపడం మాత్రమే కాదు.. ఆహారాన్ని ఆస్వాదించడం కూడా అంతే ముఖ్యం. అందుకే చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల మానసిక సంతృప్తి కలుగుతుందని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. ఇది స్పూన్‌తో తినడం వల్ల కలగదని అధ్యయనాలు వెల్లడిరచాయి. ఇకపై చేతులతోనే తింటారు కదూ..

జీడిపప్పు తింటే నిజంగా బరువు పెరుగుతారా?

ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు జీడి పప్పులో పుష్కలంగా ఉంటాయి. అయితే కొందరు వీటిని తింటే బరువు పెరుగుతామని వీటికి దూరంగా ఉంటారు. నిజానికి జీడిపప్పు తింటే బరువు పెరగడానికి బదులు తగ్గడానికి ఉపయోగపడే పోషకాలు పుష్కలంగా ఉన్నయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆరోగ్యానికి నిధిగా భావించే జీడిపప్పు ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చాలా మంది నమ్ముతారు. ఈ కారణంగా చాలా మంది జీడిపప్పు తినకుండా ఉంటారు. ఇందులో నిజమెంతుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యానికి నిధిగా భావించే జీడిపప్పు ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చాలా మంది నమ్ముతారు. ఈ కారణంగా చాలా మంది జీడిపప్పు తినకుండా ఉంటారు. జీడిపప్పులో ప్రొటీన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చెప్పడం పూర్తిగా తప్పు అంటున్నారు నిపుణులు. జీడిపప్పును పరిమిత పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరగదు. పైగా బరువు తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అయితే జీడిపప్పు ఎక్కువగా తింటే మాత్రం బరువు పెరుగుతారు. జీడిపప్పులో విటమిన్లు, మెగ్నీషియం వంటి అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. ఇవి గ్లూకోజ్ మెటబాలిజంలో కూడా సహాయపడతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం బరువు తగ్గించడంలో ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. జీడిపప్పు తినడం వల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. తద్వారా బరువును మెయింట్కెన్ చేస్తుంది. జీడిపప్పు జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి బరువు పెరగకుండా చేస్తుంది.

జామ ఆకే కదా అని తీసిపారేయకండి..!

ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకులను రోజూ తీసుకోవడం వల్ల మధుమేహంలో మేలు చేస్తుంది. బ్లడ్‌షుగర్ అదుపులో ఉంటుంది. దీనిలో ఉండే ఫినోలిక్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ ఆకు రసంలో ఉండే యాంటీ హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను కూడా నియంత్రిస్తాయి. పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తుంది. జామ ఆకుల్లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఆకులను నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి కడుపు సమస్యలు వచ్చే అవకాశం తక్కువ. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కూడా జామ ఆకులను ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే ఇమ్యునిటీ పెరుగుతుంది. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం లాంటి చిన్న చిన్న సమస్యలను చాలా సులువుగా అధిగమించేలా రోగనిరోధకశక్తి పెంచుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది. జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. మన చుట్టూ జామ చెట్లు చూస్తుంటాం. చూసినప్పుడు జస్ట్ అలా నాలుగు జామ ఆకులు తీసి నోట్లో వేసింకోండి.. ప్రయోజనాలు ఏంటో అర్థం అయ్యాయి కదా!

అరటిపండు, యాపిల్ కలిపి తింటే ఏమవుతుందో తెలుసా..?

పోషకాల గనిగా పేరొందిన అరటిపండును ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. అన్ని కాలాల్లోనూ లభించే అరటి పండు ఆకలిని తీర్చడమే కాదు శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలనూ అందిస్తుంది. అలాంటిదే మరో ముఖ్యమైన, పోషకవిలువలు అధికంగా ఉండే పండు యాపిల్.. ప్రతిరోజు ఒక యాపిల్ తింటే వైద్యుడి దగ్గరకు వెళ్లాల్సిన అవసరం రాదు అనే నానుడి అందరికీ తెలిసిందే. పండ్లను తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అంది, ఆరోగ్యంగా ఉండగలం అనేది అందరికీ తెలిసిన ఆరోగ్య రహస్యం. అయితే అరటి పండు, యాపిల్ కలిపి తింటే ఏమవుతుందో ఎప్పుడైనా ఆలోచించరా..? రుచిలో ఎంతో మధురంగా ఉండే అరటిపండు విటమిన్లు, ఖనిజాల నిల్వ. ఇది చౌకైన పండ్లలో ఒకటి. అరటిలో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ ఉండటంతో సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన సమతులాహారం ఈ పండు అందిస్తుంది. ఆపిల్‌లో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు మంచి పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తాయి. రుచిలో ఎంతో మధురంగా ఉండే అరటిపండు విటమిన్లు, ఖనిజాల నిల్వ. ఇది చౌకైన పండ్లలో ఒకటి. అరటిలో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ ఉండటంతో సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన సమతులాహారం ఈ పండు అందిస్తుంది. ఆపిల్‌లో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు మంచి పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తాయి. యాపిల్ పండులో ఉండే విటమిన్ ఎ, సి, క్యాల్షియం, పొటాషియం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. క్యాన్సర్, మధుమేహం, గుండెకు సంబంధిత వ్యాధులు, అల్జీమర్స్ తదితర వ్యాధులతో పోరాడే శక్తిని యాపిల్ శరీరానికి అందిస్తుంది. రోజూ యాపిల్ తినడం వల్ల అందులోని పెక్టిన్ అనే సాల్యుబుల్ అనే ఫైబర్ పదార్థం చక్కెర స్థాయిలను, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతుంది. అరటి పండు రోగ శరీర రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా, సోడియం తక్కువగా ఉంటుంది. ఫలితంగా బీపీ అదుపులో ఉంటుంది. అరటి పండులోని విటమిన్స్, మినరల్స్, ఫైబర్ వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అల్సర్ సమస్యలను సైతం అరటి పండు దూరం చేస్తుంది.

డయాబెటిస్ రోగులకు అమృతం



డయాబెటిస్ ఉన్నవారు వెనకాముందు ఆలోచించిన తర్వాత మాత్రమే ఆహారం తీసుకుంటారు. ఎందుకంటే.. ఏ ఆహారం రక్తంలో చక్కెరను పెంచుతుందోనని భయపడుతుంటారు.. అయితే.. పండ్లు ఆరోగ్యానికి మంచివి అయినప్పటికీ.. రక్తంలో చక్కెరను పెంచే అనేకం ఉన్నాయి. కానీ కొన్ని పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ శీతాకాలపు పండును తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని పేర్కొంటున్నారు.. ప్రస్తుత కాలంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు.. అయితే.. డయాబెటిక్ రోగులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే రక్తంలో చక్కెర పరిమాణం పెరిగి ఆరోగ్యం దెబ్బతింటుంది.. మధుమేహ వ్యాధిగ్రస్తులు పీచుపదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మీరు మీ ఆహారంలో ఎక్కువ పండ్లు.. కూరగాయలను చేర్చుకోవాలి. అయితే డయాబెటిస్‌లో ఏ పండ్లు, కూరగాయలు తినాలి? ఇది తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని పండ్లు తినడం వల్ల డయాబెటిక్ పేషెంట్లలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. అందువల్ల పీచుపదార్థాలు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో జామ పండ్లు బాగా దొరుకుతాయి.. అందుకే.. దీన్ని శీతాకాలపు పండు అంటారు.. జామపండులో ఎన్నో పోషకాలున్నాయి.. అయితే, డయాబెటిస్‌లో జామపండు తినవచ్చో లేదోనని చాలా మంది డయాబెటిక్ రోగులు సందేహపడుతుంటారు.. జామపండు తింటే రక్తంలో చక్కెర పెరుగుతుందా? జామపండు తినగలిగితే ఎంత తినవచ్చు? పోషకాల పరంగా యాపిల్ కంటే జామ పండు గొప్పది. జామపండు వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా దీనిని సంస్కృతంలో 'అమృత' అని కూడా అంటారు.

Jio
airtel
BSNL
Connecting India
VI

టెలికాం కంపెనీలకు ఊరట

బ్యాంక్ గ్యారెంటీల మాఫీకి కేబినెట్ ఆమోదం

2022 వరకు స్పెక్ట్రమ్ కొనుగోళ్ల కోసం టెలికాం కంపెనీలు అందించాల్సిన బ్యాంక్ గ్యారెంటీలను (బీజీ) రద్దు చేసే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ సోమవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రూ. 30,000 కోట్లకు పైగా ప్రభుత్వానికి బకాయిపడిన ప్రధాన టెలికాం కంపెనీలకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నారు. ఇటీవల ప్రైవేట్ రంగ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ అన్ని టెలికాం కంపెనీలకు, వాటి ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా బ్యాంక్ గ్యారెంటీల మాఫీ విషయంలో సమానంగా ఉండేలా చూడాలని టెలికాం విభాగం(డీఓటీ) కోరింది. తాజా నిర్ణయం వల్ల ప్రభుత్వానికి రూ. 20,000 కోట్లకు పైగా బకాయి ఉన్న ప్రైవేట్ టెలికాం కంపెనీ వోడాఫోన్ ఐడియాకు ఎక్కువ ప్రయోజనం చేకూరవచ్చు. వొడాఫోన్ ఐడియా తన స్పెక్ట్రమ్ చెల్లింపుల వ్యవహారంలో బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించేందుకు ప్రభుత్వ సహాయాన్ని కోరింది. దీనివల్ల బ్యాంకులు వారికి మరింత క్రెడిట్‌ను అందించడానికి వీలుంటుందని, తద్వారా కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుందని కంపెనీ అభిప్రాయపడింది. ఆగస్టులో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) కూడా 2022కి ముందు జరిగిన వేలం కోసం బ్యాంక్ గ్యారెంటీలను తొలగించాలని డీఓటీని సంప్రదించిన సంగతి తెలిసిందే.

రూ.1000 తగ్గిన పసిడి

గ్లోబల్ మార్కెట్‌లో 1.45 శాతం పడిపోయిన గోల్డ్

హైదరాబాద్, నవంబర్ 25 : యూఎస్ డాలర్ బలం కోల్పోవడంతో పాటు ప్రాంతీయ-రాజకీయ ఉద్రిక్తతలు క్రమంగా సద్దుమణగడంతో గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్ ఈ రోజు 1.45 శాతం పడిపోయింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 2,672 డాలర్ల వద్దకు చేరింది. ఈ రోజు, మన దేశంలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ?(24 కేరెట్లు) ధర 1,090 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ ?(22 కేరెట్లు) ధర 1,000 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 820 రూపాయల చొప్పున తగ్గాయి. కిలో వెండి ధర 500 రూపాయలు దిగి వచ్చింది. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,550 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,000 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ. 58,910 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో రూ. 1,00,500 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,550 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ. 72,000 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ. 58,910 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ. 1,00,500 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది. మన దేశంలో, 10 గ్రాముల 'ప్లాటినం' ధర రూ. 26,140 వద్ద ఉంది. హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం సహా దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధర అమల్లో ఉంది. పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేట్లు పెరగడం/తగ్గడం వల్ల మన దేశంలోనూ ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్‌లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి/ తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ప్రాంతీయ-రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకుల వద్ద పసిడి నిల్వలు, వడ్డీ రేట్లలో మార్పులు, వివిధ జ్యువెలరీ మార్కెట్లలోని డిమాండ్‌లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి.

28 నెలల పాటు రుణాలు చెల్లించేందుకు

సరిపడా నిధులున్నాయి

అదానీ గ్రూప్

సంస్థ వద్ద రూ. 53,024 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయని, గ్రూప్ లిక్విడిటీ మెరుగైన స్థితిలోనే ఉందని బిలియనీర్ గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ సోమవారం ప్రకటనలో వెల్లడించింది. ఈ మొత్తం ప్రస్తుత ఏడాది సెప్టెంబర్ 30 నాటికి సంస్థ స్థూల రుణం రూ. 2,58,276 కోట్లలో 20.53 శాతానికి సమానమని కంపెనీ తెలిపింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థం క్రెడిట్ అప్‌డేట్ ప్రకారం.. గ్రూప్ ప్రస్తుత నగదు నిల్వలు సుమారు 28 నెలల పాటు రుణాలు చెల్లించేందుకు లిక్విడిటీ కవర్‌ను అందిస్తాయి. సంస్థకు చెందిన వార్షిక రుణ మెచ్యూరిటీలు 2033-34 వరకు ప్రస్తుత సెప్టెంబర్ ఆపరేటింగ్ నగదు ప్రవాహం కంటే తక్కువగానే ఉన్నాయని, కార్యకలాపాల నగదు ద్వారా రుణాలను చెల్లించగలమని స్పష్టం చేసింది. గ్రూప్ రుణ పోర్ట్‌ఫోలియోలో దేశీయ బ్యాంకుల నుంచి 42 శాతం, గ్లోబల్ బ్యాంకుల నుంచి 27 శాతం, గ్లోబల్ కేపిటల్ మార్కెట్ల నుంచి 23 శాతం, దేశీయ కేపిటల్ మార్కెట్ల నుంచి 5 శాతం, ఇతర డెట్ ఫైనాన్సింగ్ మార్గాల నుంచి 3 శాతం రుణాలు తీసుకున్నట్టు వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థం నాటికి అదానీ గ్రూప్ మొత్తం ఆస్తుల విలువ రూ. 5.53 లక్షల కోట్లకు చేరాయని, ఇది గతేడాది కంటే రూ. 75,277 కోట్లు పెరిగినట్టు పేర్కొంది. కాగా, ఇటీవల గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ, ఇతర ఆరుగురిపై అమెరికా కోర్టు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, వాటిని అదానీ గ్రూప్ ఖండించింది. అవి నిరాధారమని, దానిపై చట్టపరంగా ముందుకెళ్లనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజా గణాంకాలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిణామాల కారణంగా సోమవారం నాటికి అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువలో రూ. 10,458 కోట్లను కోల్పోయింది.

భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ పరిస్థితులు, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధించటం.. వంటి అంశాల ప్రభావంతో.. సూచీల్లో పాజిటివ్ రెస్పాన్స్ కనిపించింది. ఉదయం 10 గంటల సమయానికి సెన్సెక్స్ 1076 పాయింట్లు పెరిగి 80, 251 వద్ద ట్రేడవుతోంది. ఇక నిఫ్టీ విషయానికి వస్తే.. 397.5 పాయింట్లు పెరిగి 24,305 వద్ద ట్రేడ్ అవుతోంది. సెన్సెక్స్ 30 లోని లార్సెన్, ఎమ్ అండ్ ఎమ్, ఎస్బీఐ, రిలయన్స్, ఐసీఐసీఐ వంటి షేర్లు లాభాలతో ప్రారంభం కాగా... జేఎస్ డబ్ల్యూ, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. డాలర్ తో రూపాయి మారకం విలువ 84.35 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన అదానీ కేసు ప్రభావంతో నష్టపోయిన అదానీ ఎంటర్ప్రైజెస్ ఇవాళ స్వల్ప లాభాలతో ప్రారంభయ్యింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని పార్టీల సంకీర్ణ విజయం, ప్రపంచ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సహా పలు అంశాల ప్రభావంతో దేశీయ సూచీలు ఇవాళ (నవంబర్ 25, 2024) లాభాలతో ప్రారంభమయ్యాయి.

పెరిగిన పతంజలి

ఆదాయం

బాబా రామ్‌దేవ్ ప్రమోట్ చేస్తున్న పతంజలి ఆయుర్వేద్ మొత్తం ఆదాయం 2023-24 లో రూ.9,335.32 కోట్లకు చేరుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రూ.7,533 కోట్లతో పోలిస్తే 23.15 శాతం వృద్ధి చెందింది. పతంజలి ఫుడ్స్ ఆఫర్ ఫర్ సేల్ కింద సేకరించిన ఆదాయం, ఇతర గ్రూప్ కంపెనీలు సాధించిన ఆదాయం కూడా ఇందులో కలిసి ఉన్నాయి. కార్యకలాపాలా ద్వారా పతంజలి ఆయుర్వేద్‌కు రూ.6,460.03 కోట్ల ఆదాయం రాగా, ఇతర మార్గాల్లో రూ.2,875 కోట్లు వచ్చాయి. ఈ కంపెనీకి 2023%-%24 లో రూ.2,901.10 కోట్ల నికర లాభం వచ్చింది. 2022%-%23 లో రూ.578.44 కోట్ల నెట్ ప్రాఫిట్ పొందింది.

PATANJALI®
Prakriti ka Aashirwad

ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం

295 పరుగుల తేడాతో భారీ విజయం

పెర్త్ : అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాస్ పరాజయాన్ని మరిచి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. 534 పరుగుల కొండంత లక్ష్యంతో ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 58.4 ఓవర్లలో 238 పరుగులకు కుప్పకూలింది. ట్రావిస్ హెడ్ (89బీ 101 బంతుల్లో, 8 ఫోర్లు), మిచెల్ మార్ష్ (47బీ 67 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), అలెక్స్ కేరీ (36బీ 58 బంతుల్లో, 2 ఫోర్లు) పోరాటంతో ఆసీస్ గౌరవంగా ఓడింది. లేదంటే రికార్డు ఓటములు చవిచూసేది. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లతో విజృంభించారు. వాషింగ్టన్ సుందర్ రెండు, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా ఒక్క వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోరు 12/3తో నాలుగో రోజు ఆట ఆరంభించిన ఆస్ట్రేలియాను సిరాజ్ ఆదిలోనే దెబ్బకొ ట్టాడు. ఉస్మాన్ ఖవాజా (4బీ 13 బంతుల్లో)ను పెవిలియన్‌కు చేర్చాడు. తన తొలి ఓవర్ మూడో బంతికే ఉస్మాన్ ఖవాజా (4బీ 13 బంతుల్లో) బోల్తాకొట్టించాడు. టెస్టుల్లో ఖవాజాను సిరాజ్ ఔట్ చేయడం ఇది మూడో సారి. ఆసీస్ ఓపెనర్ ఖవాజాకు 81 బంతులు సంధించిన సిరాజ్ 31 పరుగులిచ్చి మూడు సార్లు పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ (17బీ 60 బంతుల్లో)ను సిరాజ్ ఔట్ చేశాడు. స్టన్నింగ్ డెలివరీతో కుదురుకున్న స్మిత్‌ను సిరాజ్ బోల్తాకొట్టించాడు. దీంతో ట్రావిస్ హెడ్- స్మిత్ 62 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయితే భారత్ విజయాన్ని ట్రావిస్ హెడ్-మిచెల్ మార్ష్ కాస్త ఆలస్యం చేశారు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 87 బంతుల్లో 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్‌ను బుమ్రా, మార్ష్‌ను నితీశ్ రెడ్డి ఔట్ చేయడంతో ఆసీస్ పతనం ఖరారైంది. అలెక్స్ కేరీ పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది. యశస్వీ జైస్వాల్ (161బీ 297 బంతుల్లో, 15 ఫోర్లు, 3 సిక్సర్లు), విరాట్ కోహ్లి (100 నాటౌట్‌బీ 143 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకాల మోత మోగించడంతో రెండో ఇన్నింగ్స్‌ను భారత్ 487/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150, ఆసీస్ 104 పరుగులకే పరిమితమైంది.

బ్యాటింగ్ వైఫల్యంతో ఓడాం : ప్యాట్ కమిన్స్

బ్యాటింగ్ వైఫల్యంతో పాటు ప్రణాళికలకు తగ్గట్లు ఆడకపోవడమే తమ ఓటమిని శాసించిందని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందని చెప్పాడు. ఏదో ఒక మ్యాచ్‌లో ఏది కలిసి రాదని, ఈ మ్యాచ్ కూడా అలాంటిదేనని తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా సోమవారం ముగిసిన తొలి టెస్ట్‌లో భారత్ 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. 534 పరుగుల భారీ లక్ష్యచేధనతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 238 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో బుమ్రా, సిరాజ్ మూడేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టాడు. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణాకు తలో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ప్యాట్ కమిన్స్... తప్పిదాలపై ఫోకస్ పెట్టి అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌కు సిద్దమవుతామని తెలిపాడు. తమ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయామన్నాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ మ్యాచ్ కోసం మేం బాగానే సన్నదమయ్యాం. జట్టులోని ప్రతీ ఒక్కరు ఉత్సాహంగా కనిపించారు. కానీ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఇదే మా ఓటమిని శాసించింది. రెండు రోజులు విశ్రాంతి తీసుకొని అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలు పెడుతాం. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. తొలి టెస్ట్‌లో చేసిన తప్పిదాలపై చర్చిస్తాం. ఈ మ్యాచ్‌లో మాకు ఏది కలిసిరాలేదు. రెండో రోజు నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా తొలి రోజు ఆటలో మా బ్యాటింగ్ వైఫల్యం తీవ్ర నష్టం చేసింది. ఆ రోజు మేం బ్యాట్‌తో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. జట్టులో చాలా మంది అనుభవం కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. టీమ్ ఓటమికి దారితీసిన కారణాలను విశ్లేషిస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్ సందర్భంగా సరదా ఘటన చోటు చేసుకుంది. మ్యాచ్ అనంతరం బుమ్రా, కమిన్స్.. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్‌కు సిద్దమయ్యారు. ఇద్దరు ముచ్చట్లో మునిగిపోయారు. హోస్ట్ ఆడమ్ గిల్ క్రిస్ట్.. ప్యాట్ కమిన్స్‌ను పిలవగా.. అతను వినిపించుకోలేదు. బుమ్రాతో మాటల్లో లీనమయ్యాడు. వెంనటే బుమ్రా పిలుస్తున్నారని చెప్పడంతో అప్పుడు వచ్చి ఓటమికి గల కారణాలు చెప్పాడు.

చరిత్ర సృష్టించిన నయా కెప్టెన్ బుమ్రా

రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 487/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150, ఆసీస్ 104 పరుగులకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లతో సత్తాచాటిన బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. అయితే రోహిత్ శర్మ గైర్హాజరీలో జట్టును గొప్పగా విజయపథంలో నడిపించిన బుమ్రా సారథిగా అరుదైన ఘనతలు సాధించాడు. పెర్త్‌లో ఆస్ట్రేలియాను ఓడించిన రెండో ఏషియన్ కెప్టెన్‌గా బుమ్రా చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ ఘనతను అనిల్ కుంబ్లే (2008) సాధించాడు. ఇక టెస్టుల్లో భారత కెప్టెన్లు బౌలింగ్‌లో సాధించిన అత్యుత్తమ గణాంకాల జాబితాలో బుమ్రా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (10/35) వర్సెస్ వెస్టిండీస్-1983బీ బిషన్ సింగ్ (10/194) వర్సెస్ ఆస్ట్రేలియా-1977బీ బిషన్ సింగ్ (9/70) వర్సెస్ న్యూజిలాండ్- 1976బీ జస్‌ప్రీత్ బుమ్రా (8/72) వర్సెస్ ఆస్ట్రేలియా- 2024బీ కపిల్ దేవ్ (8/109) వర్సెస్ ఆస్ట్రేలియా-1985. పిచ్‌లో కాస్త ఘాటు తగ్గింది: బుమ్రావిజయానంతరం టీమిండియా కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. తాను 2018లో ఆడిన పెర్త్ పిచ్‌తో పోలిస్తే ఈ సారి పెర్త్ వికెట్‌లో ఘాటు తగ్గిందని అన్నాడు. "సిరీస్‌ను చక్కగా ఆరంభించడం సంతోషంగా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఒత్తిడికి గురైన తర్వాత గొప్పగా పుంజుకున్న తీరు పట్ల గర్వపడుతున్నాను. 2018లో పెర్త్‌లో ఆడినప్పుడు వికెట్ తొలుత సాఫ్ట్‌గా ఉంది. ఆ తర్వాత వేగంగా-వేగంగా మారిపోయింది. ఆ అనుభవంతో పోలిస్తే ఈ వికెట్ కాస్త ఘాటు తగ్గింది. ప్రక్రియ, సామర్థ్యంపైనే నేను నమ్ముతాను. అనుభవం ఎంతో ముఖ్యం. అదే ఆటలో భిన్నంగా చేయడానికి సాయపడుతుంది" "ఇక జైస్వాల్ టెస్టు కెరీర్‌ను గొప్పగా ఆరంభించాడు. అతని కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా భావిస్తున్నా. అతను బంతిని వదిలేయడం, సందర్భాన్ని బట్టి ఎటాకింగ్ గేమ్ ఆడటం బాగుంది. విరాట్ కోహ్లి గురించి మాట్లాడాలంటే.. అతను ఫామ్ కోల్పోయాడనేది ఉండదు. సవాలైన వికెట్లపై ఓ బ్యాటర్ ఫామ్‌ను అంచనా వేయలేం. అతను నెట్స్‌లో మంచి లయతో ఉన్నాడు" అని బుమ్రా పేర్కొన్నాడు.

ఆర్‌సీబీలోకి భువనేశ్వర్ కుమార్

టీమిండియా వెటరన్ పేసర్, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు చేసింది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో పోటీ పడి మరి రూ. 10.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఈ వెటరన్ పేసర్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. ముంబై ఓనర్ ఆకాశ్ అంబానీ, లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా తగ్గేదేలే అన్నట్లు బిడ్ వేసారు. దాంతో భువనేశ్వర్ కుమార్ ధర అమాంతం రూ. 10 కోట్లకు చేరింది. రూ. 10.50 కోట్లకు లక్నో ఆఖరి బిడ్ వేయగా.. ముంబై తప్పుకుంది. లక్నో ఖాయమనే సమయంలో ఎంట్రీ ఇచ్చిన ఆర్‌సీబీ.. రూ. 10.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఆఖరి వరకు వేచి చూసిన ఆర్‌సీబీ తెలివిగా వ్యవహరించి సొంతం చేసుకుంది. గత సీజన్ వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన భువనేశ్వర్ కుమార్.. 176 మ్యాచ్‌లు ఆడి 181 వికెట్లు తీసాడు. 2011 నుంచి ఐపీఎల్ ఆడుతున్న భువీకి అపారమైన అనుభవం ఉంది. నకుల్ బాల్స్, యార్కర్లు, స్లోయర్ బాల్స్ వేయడంలో భువనేశ్వర్ కుమార్ స్పెషలిస్ట్. డెత్, పవర్ ప్లే బౌలింగ్ స్పెషలిస్ట్‌గా టీమిండియాతో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భువీ ఎన్నో విజయాలు అందించాడు. బెంగళూరు హోమ్ గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియానికి భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుంది. చిన్నమైదానంలో భువీ స్లో బౌలింగ్ పరుగులు కట్టడి చేయడానికి ఉపయోగపడనుంది. ఈ క్రమంలోనే భువీ కోసం ఆర్‌సీబీ భారీ ధర చెల్లించింది. భువనేశ్వర్ కుమార్‌ను కొనుగోలు చేయడంపై ఆర్‌సీబీ

ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌సీబీ కొనుగోలు చేసిన ఆటగాళ్లు:

జోష్ హేజిల్‌వుడ్ (రూ. 12.50 కోట్లు), ఫిల్ సాల్ట్ (రూ. 11.50 కోట్లు), జితేశ్ శర్మ (రూ. 11 కోట్లు), లివింగ్‌స్టన్ (రూ. 8.75 కోట్లు), రసిక్ సలాం (రూ. 6 కోట్లు), సుయాష్ శర్మ (రూ. 2.60 కోట్లు), కృనాల్ పాండ్యా(రూ. 5.75 కోట్లు), భువనేశ్వర్ కుమార్(రూ. 10.75 కోట్లు)

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి అభినవ్ మనోహర్

భినవ్ మనోహర్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లోకి దూసుకొచ్చిన కొత్త ప్లేయర్. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా కొనసాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా ఆక్షన్ సందర్భంగా తొలి రోజే ఎస్ఆర్‌హెచ్ ఓనర్ కావ్యా మారన్ కంట్లో పడ్డ కన్నడిగుడు. భారీ రేటుకు అమ్ముడుపోయాడు. 3.20 కోట్ల రూపాయలకు అతన్ని కొనుగోలు చేసింది సన్‌రైజర్స్.2022లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అభినవ్ మొన్నటివరకు గుజరాత్ టైటాన్స్‌లో కొనసాగాడు. ఇప్పటివరకు ఆడిన 19 మ్యాచ్‌లల్లో 231 పరుగులు చేశాడు. 132.76 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడు. అతని వ్యక్తిగత అత్యధిక స్కోర్ 43. ఈ సారి వేలంపాట కోసం అభినవ్ మనోహర్‌ను గుజరాత్ టైటాన్స్ రిలీజ్ చేసింది. దీనితో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో చోటు దక్కించుకోగలిగాడు. ఐపీఎల్ వేలంపాట కొనసాగుతున్న సమయంలో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తోన్న మహారాజ ట్రోఫీ 2024లో చెలరేగాడు. ఈ టోర్నమెంట్‌లో శివమొగ్గ లయన్స్ తరఫున ఆడుతున్నాడు అభినవ్. ఈ ట్రోఫీలో భాగంగా చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపులు మెరిపించాడు. లోయర్ మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన అభినవ్.. 24 బంతుల్లోనే 59 పరుగులు చేసి, నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో ఒక ఫోర్, ఏడు భారీ సిక్సర్లు ఉన్నాయి. అతనికి తోడుగా మోహిత్ బీఏ, రోహన్ నవీన్ ధాటిగా ఆడటంతో శివమొగ్గ లయన్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు బ్లాస్టర్స్.. ఈ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ క్రమంలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయింది. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 17 బంతుల్లో 33, శుభాంగ్ హెగ్డె- 41 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 85, వికెట్ కీపర్ బ్యాటర్ సూరజ్ అహూజా- 38 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 82 పరుగులు చేయడంతో బెంగళూరు బ్లాస్టర్స్ ఇంకా ఓ ఓవర్ మిగిలివుండగానే విజయం సాధించింది.

తనెవరో అందరికీ తెలుసు..

రిలేషన్‌షిప్‌పై -రష్మిక మందన్న

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు, కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే.. అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.



భక్తకన్నప్ప రిలీజ్ అప్పుడే..?

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. లార్డ్ శివ అపర భక్తుడు కన్నప్ప చిత్రాన్ని 2025 ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభాస్-మారుతి కాంబినేషన్‌లో వస్తోన్న రాజాసాబ్ ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన ఏప్రిల్‌లో రెండు సినిమాల మధ్య పోరు ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. కన్నప్ప నుంచి షేర్ చేసిన తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్ర సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

నేనంటే తనకు అస్సలు పడదు

: అషికా రంగనాథ్

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెరపైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్. ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని తెలిపింది అషికా.

హిందీలో ఎన్‌టీఆర్‌కు రెండో సినిమా

జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.



ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా

వర్మ ఫోన్ స్విచ్ఛాఫ్

పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.